క్లుప్తంగా

18న గారలో 'జగనన్నకు చెబుదాం'



మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురామ్

గార: ఈ నెల 18న మండల కేంద్రం గారలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన నిర్వహిస్తున్నామని ఎంపీపీ గొండు రఘురామ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి మండలంలో జిల్లా అధికారులతో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో స్పందన జరుగుతుందని, ప్రజాప్రతినిధులు వారి గ్రామాల్లో ఉన్న సమస్యలపై అర్జీ ఇవ్వాలన్నారు. సచివాలయాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. తహశీల్దార్ జెన్ని రామారావు, ఎంపీడీవో సంజీవ రమణయ్యలు మాట్లాడుతూ వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

టెన్నిస్ పోటీల విజేతగా శ్రీకృష్ణ



ట్రోఫీ, ప్రశంసాపత్రం అందుకున్న కణితి శ్రీకృష్ణ

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి అండర్–12 టెన్నిస్ పోటీల్లో జిల్లాకు చెందిన కణితి శ్రీకృష్ణ విజేతగా నిలిచాడు. విశాఖపట్నంలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో శ్రీకాకుళం నగరానికి చెందిన శ్రీకృష్ణ చాంపియన్‌గా నిలవడం పట్ల టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.

'హ్యాపీనెస్'తో ఆనందమయ జీవితం



యోగా చేస్తున్న అభ్యాసకులు

శ్రీకాకుళం కల్చరల్: ఆనందమయ జీవితానికి హ్యాపీనెస్ కార్యక్రమం దోహదపడుతుందని బలగ ఆదిత్యా విద్యానిలయం ప్రిన్సిపాల్ దేసూళ రమేష్‌బాబు అన్నారు. సోమవారం యోగా శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ దేసూళ సురేంద్ర మాట్లాడుతూ అశాంతి, ఒత్తిడి, గొడవల నుంచి బయటపడాలంటే అందరూ యోగా, ధ్యానం, సేవ కార్యక్రమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ చిట్టి రాము, ఉపాధ్యాయులు చిట్టి నాగేశ్వరరావు, జ్ఞానభాస్కర్, విజయరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరామర్శ..



మురళి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సాయికుమార్, నాయకులు

జి.సిగడాం: మండలం పరిధిలో చెట్టుపొదిలాం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎందువ మురళి తండ్రి సూర్యనారాయణ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మురళి కుటుంబాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం పరామర్శించారు. స్థానిక సర్పంచ్ భూపతి సురేష్‌కుమార్, కింజరాపు జగన్‌మోహన్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



పిల్లలకు నీతికథలు చెబుతున్న ఉపాధ్యాయురాలు రజని

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా గ్రంథాలయం డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.ఎస్.రమణమూర్తి అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం దసరా సెలవుల రెండో రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఉపాధ్యాయురాలు రజని పాల్గొని పిల్లలకు నీతి కథలు చెప్పారు. చదువుతోనే విజ్ఞానం లభిస్తుందని బలగ గ్రంథాలయశాఖ అధికారి పి.ఉగ్రసేన అన్నారు. శిక్షణా శిబిరంలో భాగంగా గ్రంథాలయంలో చిన్నారులకు పుస్తకాలు చదవడం, కథల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన టి.నిధి, ఎస్.సాయి కళ్యాణ్ ఎ.కావ్యలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకురాలు కె.అనిత పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: ఆరోగ్య సురక్ష కార్డులను పరిశీలిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



రణస్థలం: దేరసాంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఆరా తీస్తున్న సాయికుమార్

పేదలకు మెరుగైన వైద్యం



లావేరు: లోపెంటలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శిబిరంలో పాల్గొన్న యువనేత రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: సానివాడలో మందులు పంపిణీ చేస్తున్న నాయకులు, వైద్యులు



జి.సిగడాం: జాడలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

● ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయంలోనే పేదల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జాడ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డొల వెంకటరమణ, మామిడి బలరాం, ఎంపీడీఓ నిశ్చెల, సర్పంచ్ జి.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్య సేవలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఇంటింటికీ ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించినట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు. కొంగరాంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ మండల అధ్యక్షుడు మూగి శ్రీరాములు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బొడ్డేపల్లి సుధాకర్, సర్పంచ్ గుండ భాగ్యశ్రీ, వైద్యులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి వైద్యం..

లావేరు: ప్రతీ కుటుంబానికి వైద్య అందించడం కోసమే సీఎం జగన్‌మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని లోపెంట గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఐసీడీఎస్‌శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేశారు. 260 మందికి ఉచితంగా వైద్య తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. ఎంపీడీఓ సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు అలుపున రమణమ్మ, లుకలాపు శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు భూరాడ చిన్నారావు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది నాని తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశే జగనన్న లక్ష్యం

రణస్థలం: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామాల్లో ప్రజల ముంగిటకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని దేరసాం గ్రామ సచివాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. 372 మందికి వైద్య పరీక్షలు చేశారు. 10 మందిని ఆరోగ్యశ్రీకి రిఫర్ చేశారు. 58 మందికి కంటి పరీక్షలు చేశారు. 22 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. 18 మందికి కంటి శస్త్రచికిత్సల నిమిత్తం శ్రీకాకుళం రిఫర్ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు రాయపురెడ్డి భుజంగరావు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, దేరసాం సర్పంచ్ మీసాల రామరావు, దన్నాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలందరి ఆరోగ్యమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలో హయాతినగర్, బాకర్‌సాహెబ్‌పేట వార్డు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో అంధవరపు ప్రసాద్, కల్యాణ్, కామేశ్వరి, సుగుణ, సిమ్మ ధర్మరాజు, కోట రామారావు, కోనాడ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గార: ప్రజల వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. సోమవారం గొంటి పంచాయతీలో నిర్వహించిన శిబిరంలో ఆయన మాట్లాడుతూ స్పెషలిస్టు వైద్యులతో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జెన్ని రామారావు, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షుడు కోనాడ నర్సింగరావు, సర్పంచ్ చల్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ కోట రామారావు, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

శ్రీకాకుళం రూరల్: ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు అన్నారు. సానివాడలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పార్టీ నాయకులు గంగు నరేంద్రకుమార్, రుప్ప అప్పలసూరి, పోగాటి గోపాలం, గుండ హరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకుందాం



రణస్థలం: జే.ఆర్.పురంలో బాల్య వివాహాలపై కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న మహిళలు, నాయకులు



శ్రీకాకుళం రూరల్:పెదగనగళ్లపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



ఎచ్చెర్ల: బాల్య వివాహాలను అరికట్టాలని ప్రమాణం చేస్తున్న వెలుగు సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని మహిళా సమాఖ్య ఏపీఎం వి.సుజాత అన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పెదగనగళ్లపేటలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు పద్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో..

రణస్థలం: బాల్య వివాహాలను అడ్డుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం పంచాయతీలో గల రామతీర్థాల కూడలిలో బాలల హక్కులు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించాలన్నారు. 18 ఏళ్లలోపు అమ్మాయిలకు, 21 ఏళ్లలోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై 100, చైల్డ్ లైన్‌కు 1098 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, రణస్థలం స్త్రీ–శిశు సంరక్షణ పీఓ సీహెచ్ ఝాన్సీరాం, ఏఓ ధనుంజయరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు చినరామినాయుడు, పచ్చిగుళ్ల సాయిరాం, పిన్నింటి సత్యంనాయుడు, టికి బ్రహ్మాజీ, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో..

ఎచ్చెర్ల: బాల్య వివాహాలను అరికట్టాలని వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త బి.రవికుమార్ అన్నారు. బాల్యవివాహాలను నిరసిస్తూ చిలకపాలెం, ధర్మవరం గ్రామాల్లో సోమవారం అవగాహన ర్యాలీలను నిర్వహించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల వారి జీవితాలు నాశనమవుతాయన్నారు. వెలుగు ఏపీఎం రామ్మూర్తి, తహసీల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

● సీఎం జగన్‌ను కలిసిన ప్రముఖులు



సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న జేఏసీ చైర్మన్ లజపతిరాయ్



విశాఖపట్నంలో ఇన్ఫోసిస్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర పరిపాలన వికేంద్రీకరణ జేఏసీ చైర్మన్ హనుమంతు లజపతిరాయ్, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నానికి పరిపాలనా కేంద్ర హోదా ఇచ్చినందుకు అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు.

– శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ) /ఎచ్చెర్ల క్యాంపస్

ఆహారాన్ని వృథా చేయవద్దు



శ్రీకాకుళం అర్బన్: రిక్షా కార్మికులకు భోజన ప్యాకెట్లు అందజేస్తున్న రవికుమార్

శ్రీకాకుళం అర్బన్: ఆహారాన్ని వృథా చేయరాదని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ అన్నారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో రామలక్ష్మణ కూడలి వద్ద రిక్షా కార్మికులకు భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, జోనల్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీ రామ్‌గోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు కామేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ

శ్రీకాకుళం న్యూకాలనీ: పరబ్రహ్మ స్వరూపమైన ఆహారాన్ని వృథా చేయకుండా.. ఆకలితో అలమటిస్తున్నవారికి అందజేయాలని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకరనారాయణ అన్నారు. సోమవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి టి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అకడమిక్ కోఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు, ఎస్.చిన్నారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకపక్ష నిర్ణయం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: న్యాయవాదుల సంక్షేమం విషయంలో రాజీలేని పోరాటం చేయాలని, రాష్ట్ర బార్ కౌన్సిల్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం ఉపసంహరించుకోవాలని, పలువురు న్యాయవాదులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఎస్.వి జయ్‌కుమార్, జల్లు తిరుపతిరావు, పొన్నాడ వెంకటరమణరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, న్యాయవాదులు కె.నాగభూషణ రావు, సనపల హరి, కూన అన్నంనాయుడులు మాట్లాడుతూ సంక్షేమ నిధి స్టాంపు రుసుం పెంపును అందరూ వ్యతిరేకించాలన్నారు. న్యాయవాదులకు ఆపద సమయంలో చెల్లిస్తున్న రూ.4 లక్షలను కనీసం రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సిస్టు రమేష్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షుడు గొంటి చంద్రమౌళి, గ్రంథాలయ కార్యదర్శి ఎం.భవానీప్రసాద్, మహిళా ప్రతినిధి వి.హరిప్రియ పాల్గొన్నారు.

జయహో జగన్మాత!

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఆలయాలు, మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం అమ్మవారు గాయత్రిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.


– సాక్షి నెట్‌వర్క్



జి.సిగడాం: ఎస్‌పీఆర్‌పురంలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న మహిళలు



శ్రీకాకుళం కల్చరల్: గాయత్రీదేవిగా మొండేటివీధిలోని లలితాదేవి



శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ పీఠంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: బలగ ఉత్తరేశ్వర ఆలయంలో ఉమామహేశ్వరికి పూజలు